క్లుప్తంగా

ప్లాస్టిక్ నిషేధం అమలు చేయాలని వినతి



వినతిపత్రం అందిస్తున్న ట్రస్ట్ సభ్యులు

దురాజ్‌పల్లి : జిల్లాలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలు చేయాలని గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ఎస్.వెంకట్రావుకు వినతిపత్రం అందించారు. భారత ప్రభుత్వం 120 మైక్రాన్లలోపు ప్లాస్టిక్ నిషేధించబడినప్పటికీ జిల్లాలో విస్తృతంగా అమ్మకం, వినియోగం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు ముప్పారపు నరేందర్, ఉప్పల శ్రవణ్, వనమాల వెంకటేశ్వర్లు, మిర్యాల వెంకటేశ్వర్లు, గెల్లి అంజన్ ప్రసాద్, అనంతుల సువర్ణలక్ష్మి, వందనపు శ్రీదేవి, నల్లపాటి మమత, రజినీ పాల్గొన్నారు.

బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా మహేష్

సూర్యాపేటటౌన్ : బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా పోలోజు మహేష్‌ను నియమిస్తూ శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షుడు వీరబోయిన లింగయ్య యాదవ్ నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతానన్నారు.

విద్యావకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

నూతనకల్ : బాలికలు ఉన్నత విద్యావకాశాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో రాణించాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గుగులోతు పద్మ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సోమ్లాతండా ఆవాసం జాల్‌తండాలో ఐసీడీఎస్, ఎంవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కిషోర బాలికలకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడారు. కార్యక్రమంలో ఎంవీ ఫౌండేషన్ మండల బాధ్యుడు చిప్పలపెల్లి రవి, అంగన్‌వాడీ టీచర్లు గుగులోతు కమల, గుగులోతు సుజాత, భారతి పాల్గొన్నారు.

ఆరోగ్య సమితి సమావేశం

తిరుమలగిరి : తిరుమలగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత అధ్యక్షతన శుక్రవారం జన ఆరోగ్య సమితి (జేఏసీ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ సహకారంతో రూ.18.50 లక్షలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమణారెడ్డి, ఎంపీడీఓ ఉమేష్‌చారి, వైద్యాధికారిని మల్లెల వందన, మండల విద్యాధికారి ఐ.శాంతయ్య, పంచాయతీ అధికారి మారయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వాలకు బుద్ధి చెబుతాం

తిరుమలగిరి : ఎస్సీ వర్గీకరణ మీద పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఓటు అనే ఆయుధంతో గుణపాఠం చెబుతామని మహాజన సోషలిస్టు పార్టీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ కందుకూరి సోమయ్య హెచ్చరించారు. శుక్రవారం గుండెపురిలో ఆయన మాట్లాడారు. సామాజిక న్యాయమైన ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటు చట్టబద్ధత కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా నూతనంగా గ్రామ కమిటీలను నియమించారు. కార్యక్రమంలో కందుకూరి శ్రీను, అధ్యక్షుడు కొమ్ము రాఖేష్, ఉపాధ్యక్షుడు గణేష్, ప్రధాన కార్యదర్శి మధు, కార్యదర్శి బన్ని తదితరులు పాల్గొన్నారు.

పేట వాసికి ఆచార్య ప్రమాణపత్రం అందజేత

భానుపురి : జిల్లా కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకుడు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యుల కుమారుడు చక్రవర్తుల హరిచరణ్ ఆచార్యులు తిరుపతి శ్రీవేంకటేశ్వర వేదిక్ యూనివర్సిటీలో శ్రీపాంచరాత్ర ఆగమంలో విద్యాభ్యాసం చేశారు. రాజేష్ కుమార్ భట్టర్, పీటీజీ భరతశేఖరాచార్యుల వద్ద విద్యను అభ్యసించి ఆచార్య ప్రమాణ పత్రం పొందారు. శుక్రవారం తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో జరిగిన శ్రీ వేంకటేశ్వర వేదిక్ యూనివర్సిటీ ఏడవ స్నాతకోత్సవంలో వీసీ రాణి సదాశివమూర్తి చేతుల మీదుగా ప్రమాణ పత్రం అందుకున్నారు.

అందరికీ పనులు కల్పించాలి

పెన్‌పహాడ్ : ఉపాధి హామీలో అర్హులైన వారందరికీ పనులు కల్పించాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. శుక్రవారం మాచారం, అనిరెడ్డిగూడెం, గాజులమల్కాపురం, చీదెళ్ల గ్రామాల్లో ప్రజాపోరు యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కూలీలకు 200రోజులు పని కల్పించాలని, రూ. 600 వేతనం ఇవ్వాలని, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య రాంజీ, పీఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షులు సురం రేణుక, కోశాధికారి జయమ్మ, పీవైఎల్ జిల్లా నాయకులు గోగుల వీరబాబు, వేర్పుల పరశురాం, పీడీఎస్‌యూ సింహాద్రి, సునీల్ పాల్గొన్నారు.



కూలీలతో మాట్లాడుతున్న శివకుమార్

విస్తరణ పనులు వేగవంతం చేయాలి

● మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట : సూర్యాపేటలో రహదారుల విస్తరణ పనులను వేగవంతం చేయాలని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన రహదారి విస్తరణ పనులను పరిశీలించి మాట్లాడారు. సూర్యాపేటను జిల్లా కేంద్రంగా మార్చడంతో ఊహకందని మెడికల్ కళాశాల, సమీకృత కూరగాయల మార్కెట్ వచ్చాయని అన్నారు. అంతేకాకుండా తాజాగా సమీకృత విద్యుత్ శాఖ కార్యాలయం మంజూరు కావడంతో మరింత అభివృద్ధిని సూచిస్తోందన్నారు. రహదారుల పనులను వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, వైస్ చైర్మన్ కిశోర్, మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, కౌన్సిలర్ మొరిశెట్టి శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు తదితరులు ఉన్నారు.

ఐసీసీ యూత్ వింగ్‌కు స్పోర్ట్స్ కిట్ అందజేత

సూర్యాపేట మినీ ట్యాంక్ బండ్‌లో బోటింగ్ పనుల పరిశీలనకు వెళ్లిన మంత్రి జగదీశ్‌రెడ్డి అక్కడే క్రికెట్ ఆడుతున్న యూత్ వద్దకు వెళ్లి వారితో ముచ్చటించారు. వారికి క్రికెట్ కిట్ ఇస్తానని అభయమిచ్చారు. దీంతో ఆ యువకులు ఆనందంతో మంత్రి క్యాంపు కార్యాలయానికి చేరుకొని మంత్రి చేతుల మీదుగా క్రికెట్ కిట్ అందుకున్నారు. ఐసీసీ యూత్ పేరుతో క్రికెట్ ఆడుతున్న ఆ యువకులకు సరైన క్రికెక్ కిట్ లేదని గ్రహించిన మంత్రి వెంటనే కిట్‌తో పాటు పలు రకాల క్రీడా సామగ్రిని బహూకరించారు.



సూర్యాపేటలో రహదారి విస్తరణ పనులపై చర్చిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి



సూర్యాపేటలో మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలుపుతున్న అనంతుల దుర్గాప్రసాద్

ఎల్‌ఎన్‌రెడ్డి మృతి తీరని లోటు

ఆత్మకూర్ (ఎస్) : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో చింతరెడ్డి లక్ష్మీనర్సింహారెడ్డి ముందుండే వాడని, ఆయన మరణం ఉపాధ్యాయ లోకానికి తీరని లోటని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో మృతిచెందిన ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన టీపీఆర్‌టీయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ఎన్‌రెడ్డి మృతదేహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో టీపీఆర్‌టీయూ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు హర్షవర్ధన్‌రెడ్డి, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి ఉమాకర్, సూర్యాపేట అధ్యక్షుడు వెంకన్న, టీపీటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్, ఆపస్ నాయకులు బెల్లంకొండ రాంమూర్తి, సాయిరెడ్డి, పీఆర్‌టీయూ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, రామలింగారెడ్డి, తంగెళ్ల జితేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గండూరి ప్రకాష్, టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్, తూడి నర్సింహారావు, చంద్రారెడ్డి, సత్యనారాయణరెడ్డి, వీరారెడ్డి ఉన్నారు.

నక్క లచ్చయ్యకు నివాళి

పెన్‌పహాడ్ : బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు నక్క లచ్చయ్య మృతి పార్టీకి తీరని లోటని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నాగులపాటి అన్నారం గ్రామంలో లచ్చయ్య మృతదేహానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, సూర్యాపేట జెడ్పీటీసీ జీడి భిక్షం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, పీఏసీఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల భుజంగరావు, మామిడి అంజయ్య, బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్‌గౌడ్, ధనియాకుల సత్యనారాయణ, నకిరేకంటి భార్గవ్, దేవయ్య, మామిడి శోభన్ తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట : ఐసీసీ యూత్ వింగ్‌కు క్రికెట్ కిట్ అందజేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి



ఆత్మకూర్ (ఎస్) : ఎల్‌ఎన్‌రెడ్డి మృతదేహానికి నివాళులర్పిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి



పెన్‌పహాడ్ : నక్క లచ్చయ్య మృతదేహానికి నివాళులర్పిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

నష్టపోయిన రైతులను గుర్తిస్తాం



నూతనకల్ : చిల్పకుంట్లలో వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు



అర్వపల్లి : పర్సాయపల్లిలో పంట నష్టం సర్వే చేస్తున్న వ్యవసాయ సిబ్బంది

నూతనకల్ : అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను గుర్తించి వారి వివరాలను జిల్లా అధికారులకు అందించనున్నట్లు ఏడీఏ జగ్గు నాయక్ తెలిపారు. చిల్పకుంట్లలో దెబ్బతిన్న వరి పంటలను శుక్రవారం పరిశీలించారు. రంగుమారిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపడతామన్నారు. పంటల వివరాల నివేదికను ఉన్నతాధికారులకు అందజేసి రైతులకు పరిహారం అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మురళి, రైతులు పాల్గొన్నారు.

అర్వపల్లి : ఇటీవల కురిసిన వడగళ్ల, అకాల వర్షాలకు వరిపంటలు పూర్తిగా దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారు. కలెక్టర్ వెంకట్రావ్ ఆదేశాల మేరకు డీఏఓ రామారావునాయక్ వ్యవసాయ సిబ్బందితో 5 బృందాలను ఏర్పాటు చేసి ఐదు రోజులుగా మండలంలోని 13 గ్రామపంచాయతీల పరిధిలో సర్వే చేపట్టారు. ఈ సర్వే శుక్రవారంతో పూర్తయింది. నష్టం వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశాక పూర్తి స్థాయి నివేదికను జిల్లాకు పంపనున్నట్లు మండల వ్యవసాయ అధికారి శశిధర్‌రెడ్డి తెలిపారు.

వైఎస్సార్ విగ్రహాన్ని తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

నాగారం : పస్తాల గ్రామంలో దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్‌పార్టీ నాయకులు శుక్రవారం నాగారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య యాదవ్ మాట్లాడారు. వైఎస్సార్ విగ్రహాన్ని తొలగించిన వారిని గుర్తించి వారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏఎస్‌ఐ వెంకట్రాములుకు పిటిషన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు బండగొర్ల కుమారస్వామి, కట్టంగూరు వెంకట్‌రెడ్డి, బుక్క శ్రీనివాస్, పుష్పరాజ్, బండగొర్ల అంజయ్య, శ్రీరాములు, బొజ్జ అంజయ్య, మల్లయ్య, సుధాకర్, కాశయ్య, సోమయ్య, చంద్రయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న నాయకులు

అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

తుంగతుర్తి : తుంగతుర్తి నియోజకవర్గంలో దళిత బంధు పథకంలో అవినీతి జరుగుతుందని బీజేపీ మొదటి నుంచి హెచ్చరిస్తూనే ఉందని.. నిజంగా సీఎం కేసీఆర్‌కు చిత్త శుద్ధి ఉంటే తప్పు చేసిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు కత్తుల నరేష్, మధు, లక్ష్మణ్, బొంకూరి నవీన్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : దళిత బంధు పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైన తిరుమలగిరి మండలంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని, ఈ అవినీతిపై విచారణ జరపాలని భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడియం రామచంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తొండ గ్రామంలో మాట్లాడారు. లబ్ధిదారుల పేరు మీద మధ్యవర్తులు లక్షలాది రూపాయల కమీషన్లు పొందారని ఆరోపించారు. ఈ సమావేశంలో మండల శాఖ అధ్యక్షుడు వేల్పుల బంగారు స్వామి, కొండా సోమయ్య, వంగరి సోమన్న, మూల వీరన్న, బూతం రవి, వెంకన్న, మహేష్ పాల్గొన్నారు.

డిస్క్వాలిఫై చేయాలి

భానుపురి : దళితబంధులో అవినీతికి పాల్పడుతున్నారని సీఎం కేసీఆర్ స్వయంగా ప్రకటించినందున ఆ అవినీతి ఎమ్మెల్యేలను డిస్క్వాలిఫై చేయాలని తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు.

అంధత్వ నివారణే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం



తిరుమలగిరిలో వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న కౌన్సిలర్ ప్రియలత, తదితరులు


తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంధత్వ నివారణే లక్ష్యంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహిస్తోందని 15వ వార్డు కౌన్సిలర్ గిలకత్తుల ప్రియలతరాము గౌడ్ అన్నారు. శుక్రవారం 2వ విడత కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్, వైద్యాధికారిని మల్లెల వందన, బిచ్చునాయక్, సంధ్యారాణి, ప్రవళిక, శ్రీలత, ధనమ్మ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో ఉచితంగా ఏర్పాటు చేస్తున్న కంటి వైద్యశిబిరాలను ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ.రజాక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, ఎంపీటీసీ శిరంశెట్టి వెంకన్న, సర్పంచ్ దామెర్ల వెంకన్న, తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సరోజ, మండల వైద్యాధికారిణి ఆశ్రీతరెడ్డి, మాజీ ఎంపీటీసీ భూసాని ఉమామహేశ్వర్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రం

దురాజ్‌పల్లి : కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని, వాటిని తిప్పికొట్టాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో మేకల శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన తెలంగాణ సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 44 చట్టాలను రద్దు చేస్తూ నాలుగు కోడ్‌లుగా విభజన చేస్తూ కార్మికుల పొట్ట కొట్టే విధంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఉజ్జిని రత్నాకర్ రావు, జిల్లా గౌరవ అధ్యక్షుడు దంతాల రాంబాబు, నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు చామల అశోక్ కుమార్, సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్యాంసుందర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజారాం, నియోజకవర్గ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, కోశాధికారి కృష్ణ, గౌరీ నాయుడు, శ్రీనివాస్ లక్ష్మయ్య పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నాలో పాల్గొన్న నాయకులు

దురాజ్‌పల్లి : అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోటేశ్వరరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు పోటు లక్ష్మయ్య బొడ్డు శంకర్, కనకారావు అలుగుబెల్లి వెంకటరెడ్డి, గంట నాగయ్య, ఉదయగిరి, కమల్లా నవీన్, కునుకుంట్ల, సైదులు, పోలబోయిన కిరణ్, కారింగుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

తూకంలో మోసం.. కాంటాలు నిలిపిన రైతులు

తిరుమలగిరి : తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో ఏర్పాటు చేసిన సెర్ప్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకాల్లో మోసం చేస్తున్నారని రైతులు శుక్రవారం తమ కాంటాలను నిలిపివేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడారు. తూకం వేసిన బస్తా నిండుగా రావడంతో అనుమానంతో మళ్లీ మరో కాంటాపై తూకం వేయగా ఆరు నుంచి 7 కేజీలు తేడా వచ్చిందని తెలిపారు. దీంతో పాటు రైతుల నుంచి ఒక్కో ధాన్యం రాశికి బస్తా చొప్పున ధాన్యం వసూలు చేస్తున్నారన్నారు. లారీ లోడింగ్ సమయంలో బస్తాకు రూ.2 వసూలు చేస్తున్నారని వాపోయారు. ఈ విషయాన్ని తహసీల్దార్ రమణారెడ్డికి ఫిర్యాదు చేశారు. దీంతో కొనుగోలు కేంద్రానికి వచ్చిన ఆయన తూకం వేసిన బస్తాలను మళ్లీ తూకం వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లలో ఎవరైనా మోసాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య, వేల్పుల సమ్మయ్య, ముత్తయ్య, కొమురయ్య, వెంకన్న, కిషన్, మహేందర్, కొమురెల్లి, మధు తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వివరాలు చెబుతున్న రైతులు

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



ఆత్మకూర్ (ఎస్) : ఏనుబాముల సెంటర్‌లో ధాన్యాన్ని పరిశీలిస్తున్న తహసీల్దారు పుష్ప



మద్దిరాల : గోరెంట్లలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ అమీన్‌సింగ్

ఆత్మకూర్ (ఎస్) : మండలంలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని తహసీల్దారు పుష్ప అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మంగలితండా, ఏనుబాముల, కందగట్ల గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసే అవకాశం ఉన్నందున వెంటవెంటనే కొనుగోళ్లు జరపాలన్నారు. రైతులకు సౌకర్యాలు కల్పించడంతో పాటు రవాణా, హమాలీలతో నిర్వాహకులు సమన్వయం చేసుకుంటూ కొనుగోళ్లు జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అంజయ్య, ఏనుబాముల సర్పంచ్ మీరా, గంపల సుందర్, నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

మద్దిరాల : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తహసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గోరెంట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ధాన్యం కాంటాల్లో మోసాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలి



చివ్వెంలలోని కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు



ఆత్మకూరులో..

చివ్వెంల : కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సూర్యాపేట జిల్లా బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, జిల్లా అధికార ప్రతినిధి పలస మల్సూర్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. డబ్బులు ఇచ్చిన వారికే ముందుగా తూకం వేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నట్లు పేర్కొన్నారు. మంత్రి కలెక్టరేట్‌లో మిల్లర్లతో మీటింగ్ పెట్టి 4 రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు చేయకపోవడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. కేంద్రాల్లో నిర్వాహకులు బస్తాకు రూ.2, ధాన్యం రాశి ఎత్తడానికి రూ.వెయ్యి తీసుకుంటున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వమే హమాలీ, పూరికోస, రవాణా చార్జీలు ఇస్తున్నప్పటికి చివ్వెంల పీఏసీఎస్ కేంద్రంలో రైతుల నుంచి అక్రమంగా వసూలు చేస్తున్నారని అన్నారు. దీనిపై వెంటనే తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయడంతో ఆయన సంఘటన స్థలానికి చేరుకుని రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పేర్వాల లక్ష్మణ్‌రావు, సలిగంటి వీరేంద్ర, తుక్కాని మన్మథరెడ్డి, చల్లమల్ల నర్సింహా, ఉపేందర్, మీర్ అక్బర్, ఆరూరి శివ, వెంకన్న, క్రాంతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు (ఎస్) : ఇటీవల తడిసిన వరి ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు పందిరి రాంరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు చలిగంటి వీరేంద్ర, తుక్కాని మన్మథరెడ్డి, ఉపేందర్, చలమల నరసింహ, మల్సూర్, సంధ్యాల సైదులు, మీరు అక్బర్, కిషన్, పాటి కరుణాకర్ రెడ్డి, పందిరి మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె



తుంగతుర్తిలో సమ్మెలో పాల్గొన్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు



చివ్వెంలలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న జేపీఎస్‌లు



ఆత్మకూరులో సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

అర్వపల్లి : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే క్రమబద్ధీకరణ చేయాలని తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు నవీన్‌రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జేపీఎస్, ఓపీఎస్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట శాంతియుత నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు నెహ్రూనాయక్, రాజశేఖర్‌రెడ్డి, నారాయణమూర్తి, జ్యోతిరెడ్డి, లింగయ్య, మహాలక్ష్మి, ఫర్హాన, కావ్య, శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన శాంతియుత నిరవధిక సమ్మెలో పాల్గొని, వారికి మద్దతు తెలిపి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం జేపీఎస్‌లను మూడేళ్ల ప్రొబేషనరి పీరియడ్ విధిస్తూ ఉద్యోగాల్లోకి తీసుకుందని, ఇప్పటికి నాలుగేళ్లు గడిచినా వారిని రెగ్యులరైజ్ చేయలేదన్నారు. నాలుగేళ్ల ప్రొబేషనరి కాలన్ని సర్వీస్ కాలంగా గుర్తించాలని, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న కార్యదర్శులను జేపీఎస్‌లుగా ప్రమోట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేపీఎస్‌లు సోముల జగదీశ్, వెంకటలక్ష్మి, కృష్ణ, నజీర్, భీమారెడ్డి, శ్రీధర్, నవీన్, దత్తు, శ్వేత, శ్రీకాంత్, నాగరాజు, రమేష్ పాల్గొన్నారు.

నాగారం : గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ సెక్రటరీ (జేపీఎస్)లను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసి, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న కార్యదర్శులను జేపీఎస్‌లుగా మార్చాలని జేపీఎస్‌ల సంఘం మండల అధ్యక్షుడు కొమ్ము అరుణ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జేపీఎస్‌ల ఆధ్వర్యంలో చేపట్టిన శాంతియుత నిరవధిక సమ్మెలో పాల్గొని మాట్లాడారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నాలుగు సంవత్సరాల ప్రొబేషనరి పీరియడ్ పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, గడిచిన 4ఏళ్ల ప్రొబేషనరి కాలన్ని సర్వీసు కాలంగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో జేపీఎస్‌లు శోభన్, వీరేందర్, భవాని, శ్రీనివాస్, సతీష్, వెంకటేష్, జిందగిరి, సంతోష్, శివ, అంబేద్కర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి

ఆత్మకూరు(ఎస్) : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని జేపీఎస్‌ల సంఘం మండల అధ్యక్షుడు దున్న విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మెలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు ఉమాదేవి, ఉపాధ్యక్షులు అనూష, లింగయ్య, హరికృష్ణ, రవీందర్, రఘు రెడ్డి, ఉపేందర్, ఫరీనా బేగం, జరీనా బేగం, జ్యోతి, మంజుల, నాగరాజు, దీప్తి, అనిత, రమణ, జోత్స్న, చాంద్ సుల్తానా, వేణు తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట జేపీఎస్‌లు శాంతియుత నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షుడు రమేష్ మాట్లాడారు. శాంతియుత నిరవధిక సమ్మెకు సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ సంఘీభావం తెలిపి మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు దివ్య భారతి, సతీష్, సోమయ్య, సంజయ్, రాజేష, శివ తదితరులు పాల్గొన్నారు.


చివెంల : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల(జేపీఎస్)ను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొప్పుల బక్కయ్య, అశోక్, చలమయ్య, కోటిరెడ్డి, పవన్ కుమార్, మధు, రజినిరెడ్డి, గ్రీష్మా తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న పంచాయతీ కార్యదర్శులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల నాయకుడు గంట మహేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మెను ప్రారంభించారు. అనంతరం నిరవధిక సమ్మెలో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శులకు చందుపట్ల సర్పంచ్ కస్తూరి రాణి శ్రీనివాస్‌రెడ్డి, రామచంద్రపురం సర్పంచ్ వెలుగు వెంకన్నలు అరటి పండ్లు అందజేసి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నాతి రమేష్, మంగ, ఉమ, పుష్ప, లలిత, రాజు, తేజశ్రీ, విజయేందర్, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను సత్వరమే పరిష్కరించాలని మండల పరిషత్ కార్యాలయం ఎదుట జేపీఎస్‌లు శుక్రవారం నిరవధిక సమ్మె చేపట్టారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

తిరుమలగిరి : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు నాయకులను తుంగతుర్తి శాసన సభ్యుడు గాదరి కిశోర్‌కుమార్ శుక్రవారం పరామర్శించారు. మామిడాల గ్రామానికి చెందిన బెడిదె మల్లిఖార్జున్ ఇటీవల మృతి చెందారు. జలాల్‌పురం గ్రామం ఆలయ చైర్మన్ ముత్తినేని సత్యం తండ్రి ముత్తినేని రాజేషం ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయా గ్రామాల్లో మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, పార్టీ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, దూపటి రవీందర్, తెడ్డు భాస్కర్, యాకూబ్, కిషన్ నాయక్, శ్రీనివాస్, మధు తదితరులు పాల్గొన్నారు.



జలాల్‌పురంలో మృతుడి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్